# ఢాగూర్

అంతా చీకటిగా ఉంది. గదిలో ఒకతను ల్యాప్ టాప్ operate చేస్తున్నాడు. అతను student యొక్క details చెక్ చేస్తున్నాడు. ఆ details RGUKT లోని students వి. Coffee త్రాగుతూ ఒక్కొక్కరి file ను చూస్తున్నాడు. అతను ubuntu లో C language ద్వారా చూస్తున్నాడు.

>>>> scene cut చేస్తే .............

అతను RGUKT లో చదువుతున్న student. పేరు సిరంజి.

ఆ చీకటిలో వర్షం కూడా కురుస్తుంది. కావున students ఎవ్వరు బయట లేరు. అందరు లోపల ఉన్నారు. ఊహించని విధంగా ఒక student కిడ్నాప్ చేయబడ్డాడు.

ఆంధ్రజ్యోతి news యాజమానికి call వచ్చింది.

ఒక విలేఖరి "sir నేను 1st ఫ్లోర్ నుంచి మాట్లాడుతున్నాను. ఇక్కడ ఒక student కిడ్నాప్ చేయబడ్డాడు."

వెంటనే manager ఆ news ను last page లో చిన్న article గా వేయమన్నాడు.

(ఇంకాసేపటి తర్వాత మళ్ళీ call వచ్చింది.)

"సార్, నేను ఇక్కడ 3rd ఫ్లోర్ నుంచి మాట్లాడుతున్నాను. ఇక్కడ ఒక student ను కిడ్నాప్ చేసారు"

"కిడ్నాప్ అయ్యింది 3rd ఫ్లోర్ లో కాదు. 1st ఫ్లోర్ లో."

"నాకు 1st ఫ్లోర్ గురించి తెలీదు కానీ, 3rd ఫ్లోర్ లో మాత్రం కిడ్నాప్ అయ్యాడు."

కొద్ది సమయం తర్వాత 2nd ఫ్లోర్ లో కూడ కిడ్నాప్ అయ్యారు.

ఈ విధంగా 11 మంది కిడ్నాప్ అయ్యారు. ఈ విషయాన్ని ఆంధ్రజ్యోతి news లో పెద్ద పెద్ద అక్షరాలతో మెయిన్ పేజ్ లో display చేసారు.

తెల్లవారింది. అందరు students breakfast చేసి class కి వెళ్ళారు. RGUKT లో నెట్ సౌకర్యం ఉండడం వల్ల అందరు news చదువుతున్నారు.

"ఒకే సమయంలో వేరు వేరు ఫ్లోర్ ల నుంచి 11 మంది students కిడ్నాప్ అయ్యారు."

ఇది university లో breaking news. అందరికి తెలిసింది. విలేఖరులు వచ్చారు. అప్పుడు విలేఖరులు "ఈ విషయంపై ఎలాంటి చర్య తీసుకుంటారు" అని Director ను అడిగారు.

"ఇంతవరకు మాకు ఎలాంటి సమాచారం రాలేదు. HRTs తో investigate చేయిస్తున్నాం. కిడ్నాప్ చేసిన వారు వాళ్ళ యొక్క demands చెబితే తీరుస్తాం. ఇప్పటికే మా HRTs అందరు Google, Yahoo లలో వెదుకుతున్నారు. తప్పకుండా వారిని పట్టుకుంటాం. ఇంకో 24 గంటలలో మీకు సమాచారం అందచేస్తాం." అని Director చెప్పాడు.

HRTs' అందరు staffroom లో కూర్చుని చర్చ కొనసాగిస్తున్నారు.
"ఇది తప్పకుండ terrorists పని అయి ఉంటుంది."
"పాకిస్తాన్ ఉగ్రవాదులు చేసి ఉంటారు."
అసలు students కి వారికి సంబంధం ఏంటి? 3 రోజులు గడిచాయి. అయినా వారిని పట్టుకోలేక పోయాము. ఎవరు చేస్తున్నట్టు ఇదంత.

(ఇంతలో బయటి నుంచి ఒకతను లోపలికి వచ్చాడు)

"సార్, ఇదంతా చేసిన వారు terrorists, maoists కారు. ఇది ఒక్కడి వల్ల అయ్యే పని కాదు సార్. ఒకే సమయంలో 11 మందిని వేరు వేరు ఫ్లోర్ ల నుంచి కిడ్నాప్ చేసాడంటే తప్పకుండ అతని మనుషులు అన్ని చోట్ల ఉండి ఉంటారు. అతనికి చాలా బలమైన సంకల్పం ఉండి ఉంటుంది."

"ఇంత గొప్పగా లెక్చర్ ఇచ్చావు. ఎవరు సార్ నువ్వు?"

"నేను ఈ రోజే కొత్తగా duty లో చేరిన security ని సార్. పేరు వెలుగురాజ్."

"ఓ security వా..! వెళ్ళి నీ పని చూసుకో. ఇక్కడ రెండు సంవత్సరాల నుంచి HRTs' గా పని చేస్తున్నాం. అన్ని search engine లను ఉపయోగించి మరీ వెతుకుతున్నాం. Entrance gate దగ్గర కూర్చొని, వచ్చి పోయే students list రాసుకోపో. "
వెలుగురాజ్ బయటకు వచ్చాడు.

వేరే security "ఎందుకు సార్ మనకు ఇదంత. మన పని మనం చూసుకోకుండా."

"నీకు అవసరం లేదేమో, నాకు అవసరం. ఎలాగైనా అతనెవరో కనిపెట్టి ప్రొమోషన్ సంపాదిస్తా."

***

Breaking news : కిడ్నాప్ అయిన వారిలో 10 మందిని విడుదల చేసారు. మిగిలిన ఆ ఒక్కరికి మాత్రం 3 రోజుల పాటు బాత్రూమ్ లో ఉండడం శిక్ష.

HRTs' కి పోస్ట్ ద్వారా ఒక డిస్క్ వచ్చింది. దానిని laptop లో వేసి వింటున్నారు.

"ఈ International స్థాయి University లోని students కి కొంచెం కూడా sense లేదు. మెస్ లో Q పద్ధతి పాటించకుండా లైన్ లలో దూరుతున్నారు. ఏ ఒక్కరు కూడా వినడం లేదు. అందుకే ఎక్కువ సార్లు లైన్ లో దూరిన వారిని కిడ్నాప్ చేసాం. ఇకముందు కూడ చేస్తాం. అతి ఎక్కువ సార్లు దూరిన వారిలో ఒక్కరికి punishment ఉంటుంది. మా LMF(Line Making Force)నుంచి ఎవ్వరు కూడా తప్పించుకోలేరు."

****

(Students talk)

"అరేయ్ కిడ్నాప్ చేస్తున్నది ఎవ్వరో గానీ నిజంగా దేవుడురా. ఇప్పుడు ఒక్కొక్కడు లైన్ లో దూరాలంటేనే భయపడతాడు. 3 రోజుల పాటు వారికి punishment ఇచ్చి చుక్కలు చూపెట్టాడు. ఇప్పుడు ఫలహార శాల ప్రశాంతంగా ఉంటుంది."

సిరంజి Engineering చదువుతున్న విద్యార్థి. ఆరోజు Freshers'day పార్టీ. పెద్ద సభ ఏర్పాటు చేసారు.

Siranji is going to dance on the dais.

“song-----------------------

------------------------------

-----------------------------”

****

ఈసారి సిరంజి గారు కిడ్నాప్ చేస్తానన్న వారి ఫ్లోర్ number కూడ చెప్పాడు.

అప్పుడు HRTs "ఎక్కువ సార్లు లైన్లో దూరినవారికి security కల్పిస్తాం "అని Broadcasting ద్వారా studnts కి తెలియచెప్పారు. వచ్చిన students ని ఒక folder లో hide చేస్తే సరిపోతుందని భావించారు.

వెంటనే కొన్ని వందల మంది students వచ్చారు.

"సార్, నేను 100 సార్లు దూరాను. నాకు security సౌకర్యం కల్పించండి."

"అదేం కాదు, నేను 300 సార్లు దూరాను. నాకు safety కల్పించండి సార్."

అయితే అప్పటికే మరో 11 మందిని కిడ్నాప్ చేసారు. ఈ విషయంపై మళ్ళీ HRT బృందం హడలెత్తింది.

****

ఒక student ని కట్టేసారు.

"నన్నెందుకు కిడ్నాప్ చేసారు. నేనెవరో తెలుసా? మా HRT ఎవరో తెలుసా? మర్యాదగా నన్ను విడిచిపెట్టండి."

"నువ్వు ఎక్కువ సార్లు మెస్ లో లైన్ లో దూరావు. ఒక student వైఉండి ఇలా తప్పు చేసావు “

"నేను దూరినట్టు ఏమైనా సాక్ష్యం ఉందా?"

"నువ్వు 2008 లో college కి వచ్చావు. అప్పుడు ఒక్కొక్కసారిగా లెన్స్ లో దూరేవాడివి. ఆ విధంగా కొద్దిగా develop చెందావు. పాత మెస్ నుంచి కొత్త మెస్ కి వచ్చాక కూడ మానలేదు. అప్పుడు రోజుకు రెండు సార్లు దూరేవాడివి. నవంబర్ లో 20 సార్లు, డిసెంబర్ లో 30 సార్లు ఈ విధంగా సంవత్సరంలో 300 సార్లు దూరావు. Breakfast, lunch, dinner ఆఖరికి పులి Biscuits ఇచ్చే Snacks కి కూడా లెన్స్ లో దూరావు. అంతెందుకు మేము కిడ్నాప్ చేయక అరగంట ముందు కూడా లెన్స్ లో దూరావు. కాబట్టి నీకు శిక్ష తప్పదు."

"I am sorry సార్"

"English లో నాకు నచ్చనిది ఒకే ఒక్క పదం sorry."

*****

ఒకసారి సిరంజి laptop పనిచేయటం లేదు. అప్పుడు ఆ University కి కొందరు Engineers వచ్చారు. వారు laptops బాగు చేయకుండా ఏదో చేస్తున్నట్టు acting చేస్తూ డబ్బులు తీసుకుంటున్నారు. ఈ విషయం సిరంజి గారికి తెలిసింది. వెంటనే సిరంజి plastic recycle company కి వెళ్ళి లోపల ఏ parts ముఖ్యంగా Hard disc లేని laptop తెచ్చాడు.

Engineers తో " సార్ ఎంత డబ్బు ఖర్చయినా ఫర్లేదు. నా laptop నాకు కావాలి. ఎలాగైనా బాగు చేయండి సార్."

"Ok. Ok. అంతా మేం చూసుకుంటాం."

(Discussion in the server room)

"ఈ laptop అసలు పనిచేయదు. మనకేంటి బాగు చేస్తున్నట్టు act చేద్దాం. డబ్బు రాగానే అతని laptop అతనికి ఇచ్చేద్దాం."

ఒకతను బయటకు వచ్చి "త్వరగా general store కి వెళ్ళి కొన్ని keys, touchpad buttons పట్టుకురాపో. " వెంటనే సిరంజి వాటిని తెచ్చాడు. స్లిప్ కూడా తీసుకున్నాడు.

ఆఖరికి Engineers వచ్చి "spectacles తీసి sorry, ఆ laptop పనిచేయదు. మా సాయశక్తులా ప్రయత్నించాం. కానీ లాభం లేదు."

అప్పుడు సిరంజి "అవును ఆ laptop పనిచేయదు. అందులో Hard disc లేదు. అసలు అందులో ఏ parts కూడా లేవని ప్లాస్టిక్ కంపెనీ వారు ఇచ్చిన స్లిప్ ఇది. ఏదో చదివిన Engineers అని తీసుకొస్తే మమ్మల్ని మోసం చేస్తారా? మర్యాదగా మీరు 10 లక్షల రూపాయలు కట్టండి లేదా త్వరగా మీ boss ను పిలవండి "అంటూ సిరంజి వారిని హెచ్చరించాడు.

*****

ఒకసారి LMF బృందం అందరు సీక్రెట్ place లో మాట్లాడుకునేటప్పుడు ఒక student వింటాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నావని అడుగుతాడు. అప్పుడు సిరంజి flashback లోకి వెళ్లిపోతాడు.

**>>>>   flashback:**

సిరంజి 2008 లో college కి వచ్చాడు. అప్పుడు చాలా ఆనందంగా, చలాకీగా ఉండేవాడు. ఎప్పటిలాగే అతను ఒకరోజు college కి వెళ్లాడు. కానీ అతను ఆరోజు ఉదయం breakfast చేయలేదు. మధ్యాహ్నం వచ్చేసరికి మెస్ లో చాలా మంది ఉన్నారు. అయినా లైన్ లో ఓ మూలన నిలబడ్డాడు. చాలా సేపయింది. తీరా అక్కడికి వెళ్లేసరికి అన్ని items అయిపోయాయి. Manager మెస్ ను close చేస్తానని చెప్పాడు. సిరంజి ఇంకా తినలేదు. అప్పుడు manager ఏదో ఒక counter వద్దకు వెళ్ళి తినమన్నాడు. కానీ ఏ counter దగ్గర అన్నం లేకపోయేసరికి ఏడవడం మొదలు పెట్టాడు. చివరికి వారంతా కనికరించి ఓ నాలుగు మెతుకులు వేస్తే తిని వెళ్ళాడు.

అసలు ఈ students కి sense లేదు. International స్థాయి university లో చదువుతున్నప్పటికీ, కనీసం లైన్ లో కూడా నిలబడరు. ఆ విధంగా ఆలోచించి ఆలోచించి చివరకు ఒక సంస్థను ఏర్పాటు చేసాడు. అదే LMF.
(Line Making Force)

***

Engineers వారి బాస్ కి inform చేసారు. వారి బాస్ పేరు "పిండే".
పిండే university కి వచ్చాడు. ఆ రోజు స్నాక్స్ లో అతను లైన్ లో నిలబడకుండా వెళ్ళి పులి biscuits తీసుకుంటాడు.
ఈ విషయాన్ని LMF బృందం గమనిస్తుంది. ఎలాగైనా కిడ్నాప్ చేయాలని భావిస్తారు.

Next day పిండే గారి birthday అని తెలుసుకుంటారు.
ఆరోజు bathroom లలో వాటర్ రాలేదు. వాటర్ కోసం బకెట్ తీసుకొని Lanco office చుట్టుపక్కలకు పిండే వెళతాడు.
అయితే అతన్ని అక్కడికి అక్కడే కిడ్నాప్ చేసి ఒక రూమ్ లో బందిస్తారు.
సిరంజి చీకటిలో ఉండి మాట్లాడుతుంటాడు.
అప్పుడు పిండే "ధమ్ముంటే వెలుగులోకి రారా" అని అంటాడు.
"నేను వెలుగులోకి వస్తే నీవు తట్టుకోలేవురా"
అప్పుడు actually పవర్ లేదు. కాసేపటి తర్వాత పవర్ వస్తుంది. అప్పుడు ఆ సిరంజిని చూసిని పిండే ఆశ్చర్యపోతాడు.
"Hey ఠాగూర్..! నన్నెందుకు కిడ్నాప్ చేసావురా?"
"నేను ఎందుకు కిడ్నాప్ చేసానో నీకు తెలుసు. అంతే గానీ అరవకు. వీపు ఢమఢమ మోగిపోద్ది."
అసలు ఈ పిండే ఇంతకుముందు ఖాళీ చేసి వెళ్ళిపోయిన హైదరబాదీ మెస్ మేనేజర్.

****

ఈలోగా వెలుగురాజ్ అన్ని విషయాలను సేకరించి "ఇదంతా చేస్తున్నది మరెవరో కాదు, సిరంజి పేరుతో ఉన్న ఢాగూర్ “ అనే విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చాడు . ప్రమోషన్ కొట్టేసాడు. HRTs ఢాగూర్ ని అదుపులోకి తీసుకుంటారు.

అప్పుడు పిండే ఢాగూర్ దగ్గరికి వచ్చి "నన్నే కిడ్నాప్ చేస్తావా? నీకు నేను punishment ఇస్తా "నని అతన్ని bathroom దగ్గరికి తీసుకెళతాడు.

అయితే అక్కడ అప్పటికే ఢాగూర్ మనుషులు ఉండడం వల్ల, వారి సహకారంతో పిండేని అందులో వేసి డోర్ close చేస్తారు.
ఈ పని చేసినందుకు గాను ఢాగూర్ కు 3 రోజుల పాటు punishment గా అతని laptop తీసుకుంటారు.
అప్పటి నుంచి మెస్ లో గానీ మరెక్కడ గానీ అందరు Q పద్ధతి పాటిస్తున్నారు.

**Q పద్ధతి పాటించండి**